# Andhra Jyothi

**Date: 21/06/2018** **Page No: 11** **Location: Main** **Circulation: 93000**

**Edition: Hyderabad**

## Smartworks enters in Hyderabad

# హైదరాబాద్‌లో స్మార్ట్‌వర్క్స్

### తక్కువ వ్యయంతో చిన్న కంపెనీలకు కార్యాలయ వసతి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): చిన్న కంపెనీలు, స్టార్టప్‌లకు అవసరమైన చిన్న వర్క్ స్టేషన్లతో తక్కువ ధరకే కార్యాలయ వసతి కల్పించేందుకు స్మార్ట్‌వర్క్స్ ఒక కేంద్రాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించింది. ఒక్కో సీటుకు నెలకు రూ.8 వేలకే తాము చిన్న కంపెనీలకు అవసమైనన్ని సీట్లతో స్మార్ట్ వర్క్ స్టేషన్లు తయారుచేసి అందిస్తామని కంపెనీ వ్యవస్థాపకుడు నితీశ్ సర్దా తెలిపారు. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో పలు దేశీయ, అంతర్జాతీయ ఐటి దిగ్గజాల కార్యాలయాల నడుమ 86 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో స్మార్ట్‌వర్క్స్ కేంద్రాన్ని ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. ఇప్పటికే 8 మంది క్లయింట్లు ఇందులో 70 శాతం స్థలాన్ని ముందస్తుగానే బుక్ చేసుకున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్‌లో కార్యాలయాల వసతి నానాటికీ ఎంతో ఖరీదైపోతున్న వాతావరణంలో స్టార్టప్‌లు, తక్కువ మంది ఉద్యోగులతో పని చేసే కంపెనీలు, స్థానికంగా కార్యకలాపాల నిర్వహణకు ఒకరిద్దరు ఉద్యోగులతోనే కార్యాలయాలు ఏర్పాటు చేసే ప్రముఖ సంస్థలకు ఇది ఒక వరంగా నిలుస్తుందని ఆయన చెప్పారు. ప్రస్తుతం 9 నగరాల్లోని 15 కేంద్రాల్లో 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇలాంటి కార్యాలయ వసతి అందిస్తున్నామని, 250 మంది క్లయింట్లున్నారని నితీశ్ తెలిపారు.

తెలుగు రాష్ట్రాల్లోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు సహా ప్రధాన నగరాల్లో వచ్చే మూడేళ్ల కాలంలో 50 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్యాలయ వసతి అందుబాటులోకి తేవాలన్నది తమ లక్ష్యమని చెప్పారు. ఇప్పటివరకు తాము 320 కోట్ల రూపాయలు ఇన్వెస్ట్ చేశామని, హైదరాబాద్ కేంద్రంపై 20 కోట్లు ఖర్చు చేసినట్లు ఆయన తెలిపారు. ఇలాంటి కార్యాలయ వసతులకు హైదరాబాద్, చెన్నై, పూణె అత్యంత ఆకర్షణీయమైన నగరాలని ఆయన వివరించారు.

Copyright of the article is with the publication